సారంగాపూర్‌లోని కస్తూర్బా లో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

జగిత్యాలరూరల్: తెలంగాణ ఉద్యకారుడు చేని నగేశ్ కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కవిత

రాయికల్: బీఆర్ఎస్ నాయకుడు లింగంగౌడ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కవిత

గురుకుల బాటతోనే ప్రభుత్వంలో చలనం

- డైట్ చార్జీలను పెంచడాన్ని స్వాగతిస్తున్నం
- సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

సారంగాపూర్, డిసెంబర్ 15: బీఆర్ఎస్ చేపట్టిన గురుకుల బాటలాంటి కార్యక్రమాలతోనే రాష్ట్ర ప్రభుత్వంలో చలనం వచ్చిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. సారంగాపూర్ లోని కస్తూర్బాను ఆదివారం ఆమె జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించారు. పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, భోజనశాల, వంట సరుకులను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యనందించాలని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచడాన్ని తాము స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. గురుకులాల్లోని విద్యార్థులకు పెంచిన డైట్ చార్జీలను కస్తూర్బా విద్యార్థులకు వర్తింపజేసేలా ప్రభుత్వం జీవోను సవరించాలన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు 2015-16లో కస్తూర్బాకు వచ్చినట్లు తెలిపారు. ఇక్కడున్న డిమాండ్ ప్రకారం జూనియర్ కళాశాల ఇవ్వాలని అడుగగా అప్పటి సీఎం కేసీఆర్ వెంటనే స్పందించి మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. పాఠశాల నిర్వహణ బాగుందని, దీనిని ఇలాగే కొనసాగించాలని సూచించారు. కేసీఆర్ ఏ లక్ష్యంతోనైతే గురుకుల పాఠశాలలు పెట్టారో ఆ లక్ష్యాన్ని దెబ్బతీసే విధంగా ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరించిందని, దానికి ప్రతి చర్యగా బీఆర్ఎస్ ఉద్యమిస్తే మళ్లీ దానిని సవరించుకునే ప్రయత్నం చేస్తున్నందుకు మేం స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తేలు రాజు, ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి, విండో మాజీ చైర్మన్ సాగి సత్యంరావు, యూత్ అధ్యక్షుడు సిలివేరి మదన్, విద్యార్థి సంఘం నాయకుడు జక్కుల వెంకటేశ్, నాయకులు ఎండబెట్ల ప్రసాద్, పడిగెల రవీందర్ రెడ్డి, కొండ ప్రభాకర్, ఒడ్నాల జగన్, బైరవేని మహేశ్, మర్రి గంగన్న, సాంబారి గంగాధర్, జలెంధర్, ఫక్రూద్దీన్, బాదినేని రవి, అత్తినేని నరేశ్, అరవింద్, శేఖర్, గోపాల కిషన్, అనుపురం శ్రీను, తిరుపతి, బాపయ్య పాల్గొన్నారు.

మేడిపల్లి: పోరుమల్లలో సృజన్‌రావు భార్య ప్రణవిరావును ఓదార్చుతున్న ఎమ్మెల్సీ కవిత

ఎమ్మెల్సీకి ఘన స్వాగతం

జగిత్యాల రూరల్, డిసెంబర్ 15: జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ కెనాల్ వద్ద ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. మహిళలతో కలిసి కవిత బతుకమ్మ ఆడి జోష్ నింపారు. ధరూర్ నుంచి జగిత్యాల కొత్త బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ తీశారు. తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చేని నగేశ్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇక్కడ జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ శీలం ప్రియాంక-ప్రవీణ్, కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, శివ కేసరి బాబు, డిక్క ప్రభాకర్, ఎల్ల రాజన్న, పడిగెల గంగారెడ్డి, మంతెన మధు, జక్కుల వెంకటేశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

రాయికల్, డిసెంబర్ 15: రాయికల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ ఎల గందుల ఉదయశ్రీ భర్త, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు లింగంగౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. కాగా, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వెళ్లి పరామర్శించారు. ఇక్కడ జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్, మాజీ ఎంపీపీ సంధ్యారాణి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బర్కం మల్లేశ్, నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి, ఎలిగేటి అనిల్, స్పందన, మహేశ్ గౌడ్ తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి..

మేడిపల్లి, డిసెంబర్ 15: పోరుమల్ల గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ దొనకంటి వేణుగోపాల్‌రావు అల్లుడు ఎన్నమనేని సృజన్‌రావు ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబసభ్యులను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరామర్శించారు. ఆమె వెంట జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, మాజీ ఎంపీపీ దొనకంటి ఉమాదేవి, రాజరత్నాకర్‌రావు, మాజీ సర్పంచులు ఈర్నాల సంపత్‌కుమార్, నాంచారి స్వప్న, రాజేందర్, మాజీ ఎంపీటీసీ మకిలి దాస్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ మిట్టపల్లి భూమారెడ్డి, నాయకులు లక్ష్మణ్‌కుమార్, కృష్ణ, అజీమ్, నాగరాజు, నారాయణ, మధు తదితరులున్నారు.

వీఆర్ఏల వారసుల వినతి

రాయికల్, డిసెంబర్ 15: రాయికల్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మండలంలో 61 ఏళ్లపైబడిన వీఆర్ఏల వారసులు కలిసి వినతి పత్రం అందజేశారు. జీవో నెం.81/85 ప్రకారం రాష్ట్రంలో మిగిలిపోయిన 3797 మంది వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు వచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్ఏ, జేఏసీ నాయకులు మహ్మద్ నసీర్, పుట్ట నరేశ్, ముక్కెర లక్ష్మీనర్సయ్య, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ఒకే డైట్, ఒకే మెనూ అమలు చేయాలి

జగిత్యాల, డిసెంబర్ 15: రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలల్లో డైట్ చార్జీలు, మెనూ ఒకేలా అమలు చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక విద్యానగర్‌లోని ఎస్టీయూ భవన్‌లో ఆదివారం జరిగిన ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

గణిత ఒలింపియాడ్ పరీక్ష

జగిత్యాల, డిసెంబర్ 15: గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని స్థానిక జ్యోతి ఐఐటీ అకాడమీలో ఆదివారం గణిత ఒలింపియాడ్ పరీక్ష నిర్వహించారు. సుమారు 2000 పైచిలుకు విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరిచరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 2న ద్విశత నృత్యోత్సవం

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సాంస్కృతిక శాఖ సంచాలకుడు డా. హరికృష్ణ

మెట్‌పల్లి, డిసెంబర్ 15: భరతముని జయంతి సందర్భంగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డు కోసం వచ్చే ఫిబ్రవరి 2న మెట్‌పల్లి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో ద్విశత నృత్యోత్సవం నిర్వహించనున్నట్లు స్రవంతి నృత్య కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అందె మారుతి తెలిపారు. ద్విశత నృత్యోత్సవానికి సంబంధించిన కరపత్రాలను తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల నుంచి కళాకారులు, నాట్యగురువులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీనాక్షి నృత్య కళానిలయం సంస్థ నిర్వాహకులు శ్రీవాణి, గుర్రాల గంగాధర్, వేదశ్రీ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ క్రీడాకారుల ఎంపిక

ఎంపికైన క్రీడాకారులతో ఉపాధ్యాయులు, పీఈటీలు

మేడిపల్లి, డిసెంబర్ 15: మేడిపల్లి గురుకుల పాఠశాల మైదానంలో ఆదివారం జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ జట్టు క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించినట్లు హ్యాండ్‌బాల్ అసోషియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బసరవేణి లక్ష్మణ్, వీర్ల వెంకటేశ్వర్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలీ స్టేడియంలో జనవరిలో జరిగే టోర్నమెంట్‌లో జిల్లా జట్టు క్రీడాకారులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు పెసరి తిరుమలేశ్, కాండ్లపల్లి కిశోర్, నారా సురేశ్, సీనియర్ క్రీడాకారులు గౌట్ శ్రీనివాస్, గాజెంగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

మల్లాపూర్, డిసెంబర్ 15: గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వీవీరావుపేట గల్ఫ్ జేఏసీ అధ్యక్షుడు పెనుకుల అశోక్ పేర్కొన్నారు. దుబాయ్‌లో పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న మల్లాపూర్ మండలానికి చెందిన పలువురు గల్ఫ్ కార్మికులను ఆయన కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, దుబాయ్ ప్రభుత్వం కంపెనీలకు సంబంధం లేకుండ బయట ఉన్న కార్మికులు (కలివెల్లి) స్వదేశానికి వెళ్లడానికి ఈనెల 31 వరకు అవకాశం కల్పించిందని, గల్ఫ్ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎస్ఐల బాధ్యతల స్వీకరణ

మెట్‌పల్లి/మల్లాపూర్, డిసెంబర్ 15: మెట్‌పల్లి ఎస్ఐగా కిరణ్‌కుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ చిరంజీవి నిజామాబాద్ జిల్లా నందిపేటకు బదిలీపై వెళ్లగా, ఆయన స్థానంలో మల్లాపూర్ నుంచి కిరణ్‌కుమార్ మెట్‌పల్లికి బదిలీపై వచ్చారు. అలాగే, మల్లాపూర్ ఎస్ఐగా రాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, మండలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

పంచాయతీ కార్మికుల సమావేశం

జగిత్యాల, డిసెంబర్ 16: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు ఈనెల 17న ఇందిరాపార్క్ వద్ద జరిగే మీటింగ్‌కు పంచాయతీ కార్మికులు హాజరుకావాలని గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోమటి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. పట్టణంలో ఆదివారం ఆయన గ్రామ పంచాయతీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో సంఘం నాయకులు పులి మల్లేశం, వంగ రాజేశం, సాతాళ్ల రాజేందర్, గుడిసె దేవయ్య, సత్తయ్య, రాజగణపతి, తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ హైదరాబాద్ సిటీ జాయింట్ సెక్రటరీగా జగిత్యాల వాసి

జగిత్యాల టౌన్, డిసెంబర్ 15: ఏబీవీపీ హైదరాబాద్ సిటీ జాయింట్ సెక్రటరీగా జగిత్యాల పట్టణానికి చెందిన కరండ్ల ఆదిత్య నియామకమయ్యారు. ఆదిత్యకు ఏబీవీపీ నాయకులు అభినందనలు తెలిపారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

బంగారు పతకాలతో విద్యార్థులు

కొడిమ్యాల, డిసెంబర్ 15: మండలంలోని పలు పాఠశాలలకు చెందిన 15 మంది విద్యార్థులు హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన కరాటే పోటీల్లో ప్రతిభ చూపి గోల్డ్ మెడల్స్ సాధించినట్లు కరాటే కోచ్ బరిగె లక్ష్మీరాజం తెలిపారు. విద్యార్థులు నిహాల్, వివేక్, మణిదీప్, సుశాంత్, హర్షవర్ధన్, సిద్ధార్థ, పూజ, ప్రణీత, వైష్ణవి, హాసిని, అక్షయ, రిషిత, వర్షిణి, అర్చన, ఐశ్వర్యను పలువురు అభినందించారు.

ఆదాయ పన్ను మినహాయింపు ఇవ్వాలి

జగిత్యాల టౌన్, డిసెంబర్ 15: ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆదాయ పన్ను మినహాయింపు ఇవ్వాలని తపస్ జిల్లా శాఖ కోరింది. ఈ మేరకు ఆదివారం కరీంనగర్‌లో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ని తన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తపస్ నాయకులు మాట్లాడుతూ, రూ. 7 లక్షల వరకు పూర్తి స్థాయి పన్ను మినహాయింపు ఇస్తూ ప్రస్తుతం ఉన్న 10/20/30 శాతం పన్ను స్లాబ్ రేట్లను మార్చాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ, సంబంధిత శాఖ మంత్రితో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోసగిరి దేవయ్య, బోయినపల్లి ప్రసాదరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఐల్నేని నరేందర్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒడ్నాల రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల వెంకట రమణారావు, కత్తి శ్రీకాంత్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

జగిత్యాల: 2వ వార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల, డిసెంబర్ 15: జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని 2వ వార్డులో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను ఆదివారం ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జగిత్యాల అభివృద్ధికి రూ. 100 కోట్లతో ప్రతిపాదనలు పంపామని, ముఖ్యమంత్రి నిధుల మంజూరుకు హామీ ఇచ్చారన్నారు. అలాగే, జగిత్యాలలోని పావని కంటి దవాఖాన ఆపి, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 16 మందికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేసి, కళ్లద్దాలు, మందులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్లు బద్దం లత, చుక్క నవీన్, పంబాల రామ్‌కుమార్, నాయకులు పురుషోత్తంరావు, దయాల శంకర్, బాలే శంకర్, రాజ్‌కుమార్, గిరి, ప్రభాత్, శరత్ రావు, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు టీవీ సూర్యం, పీఏసీఎస్ చైర్మన్ మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానాతో సత్వర వైద్య సేవలు

రాయికల్ , డిసెంబర్ 15: పల్లె దవాఖానాల ఏర్పాటుతో ప్రజలకు సత్వర వైద్య సేవలందుతాయని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. బోర్నపెల్లి, ధర్మాజీపేట గ్రామాల్లో పల్లె దవాఖానాల భవనాల నిర్మాణ పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు నివాళి

మెట్‌పల్లి, డిసెంబర్ 15: అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మైలారపు లింబాద్రి, పట్టణాధ్యక్షుడు రాంబాబు, కార్యదర్శి రవి, సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్‌కుమార్, వాసవి గార్డెన్ అధ్యక్షుడు కోట కిరణ్‌కుమార్, వాసవి మాత ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చాడ సురేశ్, విద్యా కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, బడారి శివకుమార్, కేదర్నాథ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరి నవీన్‌కుమార్, జొన్న శ్రీనివాస్, పాంపట్టి అరుణ్, కట్కం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Kota Danalaxmi D/o. Sattaiah (before marriage) My Name was changded to DASARI VIJAYA W/o. DASARI VENUGOPAL (after marriage) H.No.11-5-51, Sundaraiahnagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist.
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

అనాథ చిన్నారులకు చేయూత

మెట్‌పల్లి, డిసెంబర్ 15: రోడ్డు ప్రమాదంలో తండ్రి, అనారోగ్యంతో తల్లి మృతి చెందడంతో నానమ్మ, చిన్నమ్మ వద్ద ఆశ్రయం పొందుతున్న నలుగురు పిల్లలకు మెట్‌పల్లి పట్టణానికి చెందిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు ఆదివారం బట్టలు, దుప్పట్లు, స్వెట్టర్లు, 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్, సభ్యులు మనోజ్, రాహుల్, శివ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ బావిలో పసికందు మృతదేహం

మేడిపల్లి, డిసెంబర్ 15: మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామ శివారులోని ఓ వ్యవసాయ బావిలో పసికందు (మగ శిశువు) మృతదేహం కనిపించడంతో స్థానికులు చూసి పోలీసులకు సమాచారం తెలిపారు. ఎస్ఐ శ్యామ్‌రాజ్ బావి వద్దకు చేరుకొని పసికందు మృత దేహాన్ని వెలికి తీసి జగిత్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్యామ్‌రాజ్ తెలిపారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, డిసెంబర్ 15: అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ధర్మపురి మండలం తిమ్మాపూర్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగనబట్ల దినేశ్, చిలుముల లక్ష్మణ్, వేముల రాజేశ్, సాయిని సత్యనారాయణ, ప్రకాశ్, పారుపెల్లి రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 15: సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పి.ఆర్. శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ జి. శ్రీనివాస్, కే. లక్ష్మణరావు, వెంకటస్వామి, తెలంగాణ బహుజన టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులకు వారు సంఘీభావం తెలిపారు. తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. కాగా, కరీంనగర్ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఉద్యోగులు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి మహేశ్, జిల్లా ఉపాధ్యక్షులు రమేశ్, రవిచంద్ర, బి. శ్రీకాంత్, కేజీబీవీ ప్రత్యేకాధికారులు ఎం. అజిత, బి. రమాదేవి, ఎన్. పూర్ణిమ గౌతమి, పి.మాధవి, పి. కిరణ్ జ్యోతి, ఎం. స్వప్న, ఎ. సునీత, పి.కవిత, వై.భాగ్యవి, ఇ.లావణ్య పాల్గొన్నారు.

వ్యవసాయ దేశీ డీలర్ల క్షేత్ర సందర్శన

జామ తోటను పరిశీలిస్తున్న వ్యవసాయ దేశీ డీలర్లు

గొల్లపల్లి, డిసెంబర్ 15: జాతీయ వ్యవసాయ విస్తరణ యాజమాన్య సంస్థ హైదరాబాద్, జిల్లా వ్యవసాయ నోడల్ శిక్షణ కేంద్రం జగిత్యాల ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్పాదకదారుల ఒక రోజు శిక్షణ గొల్లపల్లి మండలంలో జరిగింది. శిక్షణలో భాగంగా ఆదివారం మండలంలోని గొల్లపల్లి, శ్రీరాములపల్లి అభ్యుదయ రైతుల క్షేత్రాలను సందర్శించినట్లు ఈ కార్యక్రమ అనుసంధానకర్త గంగాధర్ పేర్కొన్నారు. శ్రీరాములపల్లికి చెందిన గుండేటి తిరుపతి రెడ్డి క్షేత్రంలో అధిక దిగుబడినిచ్చే ఉద్యాన పంటలైన పసుపు, మిరప, బొప్పాయి, జామ పంట చేలను సందర్శించి రైతు అనుభవాలు తెలుసుకున్నామన్నారు. గొల్లపల్లికి చెందిన ముస్కు కరుణాకర్ రెడ్డి చేపట్టిన బీర పందిరి సాగు, గొర్రెల పెంపకం యూనిట్‌ను పరిశీలించి, వివరాలు తెలుసుకున్నట్లు పేర్కొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సత్యం

కొడిమ్యాల, డిసెంబర్ 15: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చాకలి ఐలమ్మను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. అంతకు ముందు తిర్మలాపూర్ గ్రామంలో పల్లె దవాఖాన భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్, ఉప వైద్యాధికారి శ్రీనివాస్, మండల వైద్యాధికారి పరమేశ్వరి, సీహెచ్‌వో రాజశేఖర్, ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మర్రి పల్లి శంకర్, నాయకులు చిలువేరి నారాయణగౌడ్, జమాల్‌పూరి రాజేందర్, ముత్యం శంకర్‌గౌడ్, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పరామర్శ

సారంగాపూర్, డిసెంబర్ 14: బీర్‌పూర్ మండల కేంద్రంలో శనివారం తెల్లవారు జామున ఈశ్వరయ్య దంపతులపై నలుగురు వ్యక్తులు దాడి చేసి బంగారు నగలు, నగదు ఎత్తుకెళ్లిన విషయం తెలిసిందే. కాగా, ఈశ్వరయ్యతో పాటు కుటుంబసభ్యులను ఆదివారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించి, సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే, మండలంలో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ మసర్తి రమేశ్, నాయకులు చెరుపూరి సుబాష్, గుడిసే జితేందర్ యాదవ్, రమేశ్ గౌడ్, తదితరులున్నారు.

నూతన కార్యవ